

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 109 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 03 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్



## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

2 లో



## వీసా విద్యార్థులకు మరో గండం

పరిమిత కాల వీసాలను విధించే యోచనలో ట్రంప్

వాషింగ్టన్,జులై 2(సమయజ్యోతి):

అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న విద్యార్థులకు అగ్రరాజ్యం మరో షాక్ ఇవ్వబోతోంది. అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యార్థులపై మరో ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థి వీసాలకూ పరిమిత కాల గడువు విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు చేసింది. దీంతో విదేశీ విద్యార్థులకు కొత్త గుబులు పట్టుకుంది. దీనిప్రకారం చదువుకునే సమయం వరకే వీసా అనుమతులు ఉండనున్నాయి. ఈ ప్రతిపాదనలపై న్యాయనిపుణులు, విద్యార్థుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పుల వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుందని, అనవసరపు గందరగోళానికి దారితీస్తుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ మార్పులు అమల్లోకి వస్తే భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం 3.3లక్షల మందికి పైగా భారతీయులు అమెరికా వర్సిటీల్లో చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఎఫ్-1 వీసాలపై అమెరికాలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే-1 వీసాలపై వచ్చిన ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' వెసులుబాటు ఉంది. అంటే.. వారు ఎంతకాలం చదవాలనుకుంటే లేదా ఇంటర్న్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలనుకుంటే.. అంతకాలం అగ్రరాజ్యంలో ఉండే ఛాన్స్ ఇంతవరకు ఉంది. . ఎక్స్ఛేంజ్ విజిటర్స్‌గా వచ్చే విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, స్పెషలిస్ట్‌లు, ట్రైనీలు, ఇంటర్న్‌లు, ఫిజీషియన్లకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. అయితే, ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసా సిస్టమ్‌లో మార్పులు తీసుకొచ్చేందుకు ఇప్పుడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ విభాగం సిద్ధమైంది.

## తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

దేశానికి మోడల్‌గా తెలంగాణ

డిజాస్టర్ మేనేజిమెంట్

దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి


హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):



ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు.

## భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం.. 51 మంది మృతి

హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది.





## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్

హిమాచల్‌ప్రదేశ్ కు కేంద్రం సవతితల్లి తల్లి ట్రీట్‌మెంట్ ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోందని ఆరోపించారు. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లిందని, దాంతో రూ.9000 కోట్ల నిధులు మంజూరు చేయాలని అక్కడి ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఖర్గే తెలిపారు.అయితే రెండేళ్లయినా పెండింగ్ నిధులు మంజూరు చేయకుండా కేంద్రం తాత్సారం చేస్తోందని ఖర్గే విమర్శించారు. 2023లో హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చిందని, కేంద్రం కేవలం రూ.433 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. 2023 పెండింగ్ నిధుల పేరుతో కేంద్రం ఇప్పుడు రూ.2000 కోట్లు ప్రకటించి క్రెడిట్ మొత్తం తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఇప్పుడు కూడా భారీ వర్షాలు, వరదలతో హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. ఈ వర్షాలు, వరదలవల్ల ఇప్పటివరకు జరిగిన వేర్వేరు ఘటనల్లో అక్కడ 51 మంది మరణించారని, మరో 22 మంది గల్లంతయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

## రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా

ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

అడ్డంగా దోచుకుంటున్న నేతలు

హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):



హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా

సీఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్

హైదరాబాద్,జులై2(సమయజ్యోతి):



బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు.

## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

5691 మంది చేనేత కార్మికులకు లబ్ది

పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,జులై2(సమయజ్యోతి):




ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# బ్రేక్ చేయొచ్చు

నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ర్డర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్గి ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

### 17న రైలురోకో చేసి తీరుతాం

### ఖమ్మంలో పోస్టర్ ఆవిష్కరించిన కవిత

**ఖమ్మం,జులై 2(సమయజ్యోతి):**

42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు.ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం - బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# వీసా విద్యార్థులకు మరో గండం

విద్యార్థి వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరుచేయాలని ప్రతిపాదించింది. అంటే, ఇకపై విద్యార్థి వీసాలకు కూడా టైం లిమిట్ విధించనున్నారు. దీంతో గడువు తీరిన తర్వాత వీసా పొడిగింపునకు విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలను సమీక్షించేందుకు ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బ్జడెట్ విభాగానికి పంపించారు. అనంతరం దీన్ని ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేస్తారు. ఆ తర్వాత ప్రతిపాదనలపై 30 లేదా 60 రోజుల వరకు ప్రజాభిప్రాయాలను స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయాలు తీసుకోకుండానే తక్షణమే అమల్లోకి వచ్చేలా దీనిపై మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్బంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముశ్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

మొదటి పేజీ తరువాయి

ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ.. కార్ రేస్ కేసు

### అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు

**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఎసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఎఎస్ అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఎసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఎఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia

ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**టెండర్ నం: 12-2025-26 SR_DEE_TR_HYB, తేదీ: 02-07-2025** PUB/0799

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ I హైదరాబాద్ భారత అధ్యక్షుడు మరియు తరపున నటన మరియు టెండర్ నెంబర్ 12-2025- 26 SR DEE TR HYB, తేదీ-02-07-2025, ముగింపు తేదీ 24-07-2025, 15:00 గంటలకు వ్యతిరేకంగా ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది. బిడ్డర్లు వారి అసలు / సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న అందుకున్న ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

Sl. నం -1. పని యొక్క వివరణ: టెండర్ నెం. 12-2025-26 SR DEE TR HYB HYDERABAD డివిజన్: మహబబ్‌నగర్ లో SCADA వ్యవస్థలకు సైబర్ సెక్యూరిటీ ఫీచర్ అందించడం - గడ్వాల్, గడ్వాల్ - ధోన్ మరియు మనోహరాబాద్ - ముద్ఖేడ్ విభాగం. సుమారు ఖర్చు (రూ.): 1,93,93,080.00/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.): 2,47,000.00/- పూర్తి కాలం- 06 నెలలు. ముగింపు తేదీ: 24-07-2025.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

నోటీసు బోర్డు స్థానం టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడవచ్చు: సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, హైదరాబాద్.

**టెండర్ నం: 13-2025-26 SR_DEE_TR_HYB, తేదీ: 02-07-2025** PUB/0800

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / హైదరాబాద్ తరపున భారత అధ్యక్షుడు మరియు తరపున ఇ-టెండర్లను టెండర్ నెం .13-2025- 26 SR DEE Tr HYB, కు వ్యతిరేకంగా ఆహ్వానిస్తున్నారు. 02-07-2025, ముగింపు తేదీ 24-07-2025, 15:00 గంటలు. బిడ్డర్లు వారి అసలు / సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న అందుకున్న ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

Sl. నెం .1. పని యొక్క వివరణ: టెండర్ నెం. 13-2025- 26 SR DEE TR HYB HYDERABAD డివిజన్: కాచెగుడలో SCADA వ్యవస్థలకు సైబర్ సెక్యూరిటీ ఫీచర్ యొక్క నిబంధన - ఉమ్దానగర్, కాచెగుడ - మనోహరాబాద్, ఉమ్దానగర్- మహబూబనగర్, గద్వాల్ - రక్కూర్ మరియు కృష్ణ - దేవర్కాద్రా విభాగాలు. సుమారు ఖర్చు (రూ.) 1,69,03,110 ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.): 2,34,500 పూర్తి కాలం 06 నెలలు. ముగింపు తేదీ: 24-07-2025.

Sl. నం -1. పని యొక్క వివరణ: టెండర్ నెం. 12-2025-26 SR DEE TR HYB HYDERABAD డివిజన్: మహబబ్‌నగర్ లో SCADA వ్యవస్థలకు సైబర్ సెక్యూరిటీ ఫీచర్ అందించడం - గడ్వాల్, గడ్వాల్ - ధోన్ మరియు మనోహరాబాద్ - ముద్ఖేడ్ విభాగం. సుమారు ఖర్చు (రూ.): 1,93,93,080.00/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.): 2,47,000.00/- పూర్తి కాలం- 06 నెలలు. ముగింపు తేదీ: 24-07-2025.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

నోటీసు బోర్డు స్థానం టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడవచ్చు: సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, హైదరాబాద్.

A0990

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి


# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం




**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో కొమురెల్లి భూమి రెడ్డి సేవలు ఎనలేనివి

**సమయజ్యోతి ప్రతినిది ములుగు**

ఉపాధ్యాయ వృత్తిలో కే భూమి రెడ్డి సేవలు ఎనలేనివి అని ములుగు జిల్లా ఏటూర్ నాగారంమండల విద్యాధికారి కొయ్యడ మల్లయ్య అన్నారు ఏటూర్నాగారం మండలం రామన్న గూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కే భూమి రెడ్డి పదవీ విరమణ అభినందన సన్మాన సభ పాఠశాల ఆవరణ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుమారు 34ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికే దక్కిందని అన్నారు రామన్న గూడెం లో తెలుగు టీచర్ గా సమర్థ వంతంగా చేసి విద్యా రంగం లో పాఠశాలను ముందంజ లో నిలిపారని అన్నారు ఆత్మీయ అతిథులు యునైటెడ్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొడెపు సమయ్య రెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల



భవిష్యత్తు కోసం భూమి రెడ్డి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు యూ టి ఎఫ్ సంఘం లో అంకితభావం గల కార్యకర్తగా వివిధ పదవుల్లో పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు కార్యక్రమానికి భూమి రెడ్డి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి డి టి ఎఫ్ నాయకులు చాప బాబు హట్కర్ సమ్మయ్య వివిధ సంఘాల నేతలు చంచయ్య వెంకట్ స్వామి రంజిత్ లయన్ కిరణ్ ప్రసాద్ మాజీ మండల విద్యాధికారులు పాశం సంజీవ రెడ్డి చాగర్ల అయిలయ్య కామిడి సతీష్ రెడ్డి పిన్నింటి మధుసూదన్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పిట్ట లక్ష్మి ఉపాధ్యాయులు సూర్య నారాయణ నర్సయ్య రమాదేవి శ్యామ్ సుందర్ రెడ్డి కోడి వెంకటేశ్వర్లు రాంబాబు జయ లక్ష్మి వెంకన్న నాగేశ్వర రావు మున్వర్ బంధువులు మాధవ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కమల నీలిమ ప్రియాంక మల్లా రెడ్డి యానాల వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి అంతి రెడ్డి తదితరులు హాజరైనారు సుమారు 400 మంది వరకు ఉపాధ్యాయులు బంధు మిత్రులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగ్ పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కేంద్రంలోని ఉర్దూ ఓల్డ్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం జమాత్ ఇస్లామీ హింద్ బాల్కొండ శాఖ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ బ్యాగ్ విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జమాత్ ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ మంజూర్ మొహియుద్దీన్, స్టేట్ సెక్రటరీ ఎంఎన్ బేగ్ జాహిద్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగ్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నంత చదువులు చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని అన్నారు, ప్రతి విద్యార్థి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిగా తీసుకొని చదవాలన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రుక్కయ్య బేగం, వసీం భాను, జమాత్ ఇస్లామీ హింద్ బాల్కొండ శాఖ అధ్యక్షుడు సయ్యద్ శంషాద్దీన్, కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ యునుస్, మర్కస్ కమిటీ క్యాషియర్ సయ్యద్ షో హేబ, ఎండి నిహారుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం



నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కున్సీ పాఠశాల విద్యార్థులు

## అభినందించిన పాఠశాల సిబ్బంది

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం సందర్భంగా సోమవారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన లిజిల్లా స్థాయి ఓపెన్ టు అల్ ఖో ఖో పోటీలలోలి కున్సీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలలో కృష్ణ మండలంలోని కున్సి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల బృందం ద్వితీయ స్థానం సాధించి ప్రతిభను చాటింది.అదే విధంగా మంగళవారం నాడు నారాయణపేట మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో యు/10 విభాగంలో, 6వ తరగతి విద్యార్థి వై. మల్లికార్జున్ లిలాంగ్ జంప్, రన్నింగ్, స్టాండింగ్ జంప్ విభాగాలలో ప్రథమ స్థానం సాధించాడు.ఈ సందర్భంలో విజేతలు గా నిలిచిన విద్యార్థిని,విద్యార్థులను బుధువారంప్రధానోపాధ్యాయురాలు బి. సంతోషి,ఉపాధ్యాయ బృందం నరేందర్, ఖాసిం అలీ, సౌమ్య, నర్సిములు, భారతి తదితరులు అభినందించారు




# వర్షాలకు కూలిన ఇల్లు

**సమయజ్యోతి న్యూస్ జులై 02 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో బుధ వారం నాడు కురిసిన వర్షానికి తర్దపు లక్ష్మీ ఇల్లు కూలింది తహసిల్దార్ శ్యాంసుందర్ ఆదేశాల మేరకు గిర్ధవారి నూర్ సింగ్ అగర్వాల్ రాజ్ మహేందర్ పంచనామా చేసి 20,000 నష్టం వాటిల్లిందని నివేదికను తహసిల్దార్ శ్యాంసుందర్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు కారొభరి నరేశ్ మల్లెపూల నర్సయ్య కథలాపూర్ గంగన్న గొర్ల వెంకటేష్ పాల్గొనారు



# నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి కొత్తచెరువు, కట్ట పరిసరాలను బుధవారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. స్థానిక నక్కవాగు నుంచి దేశాయిపల్లి కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ చానల్ లో డీ సిల్టింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ కిషోర్, డివిజన్-7 ఈ.ఈ. ప్రశాంత్, డీ.ఈ.ఈ. సత్యనారాయణ, సాగర్ ఉన్నారు.



# పిల్లలకు సదరం సర్టిఫికెట్లు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అధ్యక్షురాలు పి.నీరజ ఆదేశాలతో డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక జైస్వాల్ బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరాన్ని సందర్శించి, స్క్రీనింగ్ టెస్ట్ లో గుర్తించబడిన పిల్లలకు సదరం సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.లక్ష్మీనారాయణ, లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, వైద్యులు, వైద్య సిబ్బంది, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.




సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం




రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతూ వున్నాయి.అల్ప పీడనం ఏర్పడి తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి వర్షాకాలం లో అపరిశు భ్రతకు ఏమాత్రం తావు ఇచ్చిన మనం మలేరియా, టైఫాయిడ్,జ్వరం డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణంతకర వ్యాధుల బారినపడటం జరుగుతోంది.,ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు మన ఇంటిని, మన ఇంటి పరిసరాలను సైతం అత్యంత శు భ్రంగా పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే మనం ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశు భ్రతకు తావు ఇచ్చిన, మన ఇంటి ఆవరణలోని గుంతలలోను, మనం తీసి పారేసిన వస్తువుల లోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు నివాసాలుగా మారడం తో పాటు అవి మన ఇంటిలో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడి చేసి మన రోగ నిరోధక వ్యవస్థ ను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.ముఖ్యంగా దోమ కాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది, ఇది మనకు పొరపాటున సోకితే మాత్రం మనకు తీవ్ర తల నొప్పులు, కండరాల, కీళ్ల నొప్పులు రావడం తో పాటు, విరోచనాలు, వాంతులు, చర్మం పై దురదలు వంటివి ఏర్పడి ఒక్కొక్కసారి ఆ వ్యాదికి సకాలం లో చికిత్స తీసుకోకపోతే అది మనకు ప్రాణా%శీ%తకరంగా సైతం మారే ప్రమాదం పొంచి వుంది. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు మన ఇంటిలోని చిన్నారులపై ఎక్కువగా ప్రభావం చూపి వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చుపుతూ ఉంటాయి. అదేవిధంగా మన ఆరోగ్యాన్ని అస్తవ్యస్థం, అదొగతిపాలు చేసే ఈ సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మన చేతులను శుభ్రం చేసుకుంటూ, మన ఇంటి లోకి దోమలు ప్రవేశించడానికి వీలులేకుండా దోమ తెరలు, జెట్ వంటివి వాడుకుంటూ తగు జాగ్రత్తలు పాటిస్తే అది మనకు, మన కుటుంబసభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది. ఏదిఏమైనా ‘ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యాన్ని మరో పదికాలాల పాటు కాపాడుకోవాలంటే మాత్రం ఈ వర్షాకాలం లో ప్రబలే సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా అత్యంత అప్రమత్తంగా మసలుకోవడం మన ఇంటికి, వంటికి మంచిది. ఏమైనా ఈ వర్షాకాలం లో మన ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం కనబరచిన సీజనల్ వ్యాధులు చుట్టూముట్టి మనల్ని ఆసుపత్రుల పాలుచేయడం తో పాటు వేలాది రూపాయలు ఖర్చు అయిపోయి ఆర్థికంగా సైతం మనం చితికిపోయే ప్రమాదం పొంచి వుంది. కాబట్టి మనమంతా పరిశుభ్రత పాటించి మనతో పాటు మన కుటుంబసభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడదాం. మన విలువైన ప్రాణాలను కాపాడుకుందాం.వేడి చేసిన,కాచి చల్లార్చిన నీటిని అధికంగా తాగుదాము,వేడి వేడి అన్నం,కూరలను ఆరగించి,రోడ్ల మీద అమ్మే తినుబండారాలను తినకుండా ఉండడం వల్ల అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చు.

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా 9848445134
తెలంగాణా సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.

# ఐదేళ్ల వరకు నేనే ముఖ్యమంత్రిని మార్చడానికి బిజెపి, జెడిఎస్‌లు కాంగ్రెస్ అధిష్ఠానమా

**మీడియా సమావేశంలో వెల్లడించి సిఎం సిద్దరామయ్య**

**సిద్దరామయ్యకు మద్దతు ఇవ్వడం నా విధి అన్న డికె శివకుమార్**

**బెంగళూరు,జులై 2(సమయజ్యోతి):** కర్ణాటకలో నాయకత్వ మార్పు అంశంపై కొన్ని రోజులుగా వినిపిస్తోన్న వ్యాఖ్యలకు చెక్ పడింది. ఐదేళ్లు తానే కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టంచేశారు. ‘నేను సీఎంగా కొనసాగుతా. మీకెందుకు అలాంటి అనుమానాలు ఉన్నాయని బుధవారం మీడియాకు వెల్లడించారు. సీఎం మార్పు గురించి విపక్ష పార్టీలు భాజపా, జేడీఎస్ చేస్తోన్న వ్యాఖ్యలను కొట్టిపారేశారు. వారేమైనా కాంగ్రెస్ అధిష్ఠానమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. సిఎంకు అండగా ఉండటం తప్ప నాకు మరో గత్యంతరం లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్ఠానం ఏం చెబితే అది చేయాలని అన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం పార్టీ అధిష్ఠానం శివకుమార్ గురించే మాట్లాడుతోందన్నారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో ’విప్లవాత్మక’ పరిణామాలు నెలకొంటాయని కర్ణాటక మంత్రి కె.ఎన్.రాజన్న కూడా ఇటీవల పేర్కొన్నారు. దీంతో త్వరలోనే నాయకత్వ మార్పు తథ్యమని అధికార పార్టీలోనూ విస్తృత చర్చ నడిచింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారనే వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెర పైకి వస్తున్నాయి. శివకుమార్ కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తాననే బహిరంగంగానే చెబుతున్నారు. ఆ నేపథ్యమూ ఈ చర్చకు దారితీసింది. అయితే వ్యాఖ్యలను డీకే శివకుమార్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సూర్జేవాలా ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. ‘నా తరఫున ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరుకోవడం లేదు. 2028లో రాష్ట్రంలో జరిగే ఎన్నికల పైనే నేతల దృష్టి ఉండాలి. నేను తొలుత పార్టీ కార్యకర్తను. అన్నింటికంటే పార్టీనే ముఖ్యం‘ అని డీకే స్పష్టంచేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు లేదని సూర్జేవాలా వెల్లడించారు. ఈ ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు.

# అమెరికాలో అక్రమంగా ప్రవేశిస్తూ దొరికిపోయిన భారతీయులు

## 10,382 మందిని పట్టుకున్నట్లు వెల్లడి

## ఎక్కువ మంది గుజరాతీయులే అని గుర్తింపు

**వాషింగ్టన్,జులై 2(సమయజ్యోతి):** అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తూ ఈ ఏడాది జనవరి నుంచి మే మధ్యలో 10,382 మంది భారతీయులు దొరికిపోయారు. వీరిలో పెద్దల రక్షణ లేని 30 మంది మైనర్లు కూడా ఉన్నారు. అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన వారిలో కూడా అత్యధికంగా గుజరాత్ రాష్ట్రానిక చెందిన వారున్నారు. ఈ డేటాను అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం విడుదల చేసింది. ఇటీవల కాలంలో అమెరికా సరిహద్దుల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం కావడంతో అక్రమ వలసదారులను భారీ సంఖ్యలో అరెస్టులు చేస్తున్నారు. గతేడాది ఇదే సీజన్‌లో మొత్తం 34,535 మంది భారతీయులు అక్రమంగా చొరబడుతూ పట్టుబడ్డారు. ఈ లెక్కన ఈ ఏడాది సుమారు 70శాతం తగ్గుదల నమోదైంది. రోజుకు సగటున 69 మంది అరెస్ట్ అయ్యారు. ఇదే జోబైడెన్ హయాంలో రోజుకు 230 వరకు అరెస్ట్ అయ్యేవారు. ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత మానవ అక్రమ రవాణా ముఠాలు తమ కార్యకలాపాలను గణనీయంగా తగ్గించాయి. వాస్తవానికి అమెరికా ఎన్నికల్లో హారిస్ ఓటమి దాదాపు ఖాయం అనుకొన్న సమయం నుంచి ఈ ముఠాలు తమ కార్యకలాపాలను తగ్గించినట్లు ఓ ఆంగ్ల పత్రిక వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో తల్లిదండ్రులు వదిలేసిన 500 మైనర్లను అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. అమెరికా-మెక్సికో, అమెరికా-కెనడా సరిహద్దుల్లో చాలా మంది తమ పిల్లలకైనా అగ్రరాజ్య పౌరసత్వం వస్తుందన్న ఆశతో వారిని వదిలేసి వెళ్లేవారు. కానీ, ట్రంప్ అధికారం చేపట్టాక ఇలా పిల్లలను వదిలేయడంపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తరచూ ఇక్కడ అధికారులు గుర్తించే పిల్లల వయస్సు 12 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటోంది. చాలా అరుదుగా అంతకంటే చిన్నవారు ఉంటున్నారు. ఏప్రిల్ 2024 నాటికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ లెక్కల ప్రకారం అమెరికాలో 2.2 లక్షల మంది భారతీయులు ఎటువంటి పత్రాలు లేకుండా జీవిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి 332 మందిని అక్కడి నుంచి వెనక్కి పంపారు. భారతీయులు అక్రమ రవాణాదారుల మాటలు విని కఠిన మార్గాల్లో ప్రయాణించి అమెరికాలోకి ప్రవేశించాలనుకొంటారు. భారీ సరిహద్దు గోడ, కంచెలను తప్పించుకొనేందుకు ప్రమాదకరమైన సముద్ర మార్గాన్ని కూడా ఆశ్రయిస్తున్నారు. మే 9వ తేదీన ఇలా ప్రయాణిస్తూ కాలిఫోర్నియాలోని డెల్ మార్ సమీపంలో పడవ బోల్తాపడి భారత్ 14 ఏళ్ల బాలుడు, 10 ఏళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయారు. వీరిద్దరూ అన్నా చె÷-లలెళ్లు. ఇలాంటి పడవలు తరచూ మెక్సికో తీరం నుంచి బయల్దేరి అమెరికాలో జలాల్లోకి చొరబడతాయి.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు



పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

## దుర్గం చెరువులాగ అభివృద్ధి చేయండి

## కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

దుర్గం చెరువులాగ రామచంద్రాపురం లోని రాయదుర్గం చెరువును కూడా అభివృద్ధి చేయమని తెలంగాణ రాష్ట్ర టూరిజం కల్చర్ డిపార్ట్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి(ఐఎఎస్) ని హైదరాబాద్ లో వారి కార్యాలయం లో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ తెలియ చేశారు బుధవారం ఎం డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రామచంద్రాపురం డివిజన్ లోని రాయసముద్రం చెరువు లో టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా బోటింగ్ కేబుల్ బ్రిడ్జి స్టాచ్యూ బోట్ క్యాంటీన్ వాటర్ఫాల్స్ డ్రోన్ షో ఇతర పనులు అచ్చం దుర్గం చెరువు మాదిరిగా తీర్చిదిద్దాలని కోరినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించిన ఎం డి వల్లూరి క్రాంతి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ దంపతులు తెలిపారు వల్లూరి క్రాంతి గతంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసిన విషయం తెలిసిందే



## విద్యార్థులకు సరైన బోధన అందించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారంఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని ప్రతి తరగతి గదిని తిరిగి పరిశీలించి 9వ తరగతి విద్యార్థులకు సంస్కృతం, హిందీ పాఠాలు చదివించారు. ఇందులో కొంతమంది విద్యార్థులు సంస్కృత పాఠాలను చదవ లేకపోవడం గమనించారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేపించారు. 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, 8వ తరగతి విద్యార్థులకు సోషల్ బోధించారు. ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యున్నతమైన విద్యాభ్యాసన చేయాలని సూచించారు. అదే



విధంగా పిల్లలకు సరైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ప్రిన్సిపాల్ శేష ప్రసాద్ పాల్గొన్నారు.

## పాఠశాలకు వసతి గృహం మధ్య

## దూరానికి రవాణా సౌకర్యం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, సుమారు రెండు కిలోమీటర్ల దూరం గల జాతీయ రహదారి వెంబడి కాలినడకన వచ్చే ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థము రవాణా వసతీ ఏర్పాటు చేశారు. విద్యార్థుల నమోదు శాతం తగ్గకుండా ఎంఈఓ బట్టు రాజేశ్వర్ చొరవ తీసుకోవడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.



## కలెక్టర్ సార్ఇందిరమ్మ ఇల్లు

## మంజూరు చేయండి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు మున్సిపాలిటీ ఖానాపూర్ 1 వ, వార్డుకు చెందిన అల్లీ అరుణ మొగిలిన్న పేద ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన దినసరి కూలి వీరికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మాకు ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ ఇళ్ళ అర్హుల జాబితాలో పేరు వచ్చింది. మాకు ఇల్లు వస్తది మా కష్టాలు తీరుతావని అనుకున్నాం. తీరా చూస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరు జాబితాలో మా పేరు లేకుండా పోవడం తో భార్య భర్తలు బోరున విలపించారు. కలెక్టర్ సారు మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



## మృతురాలి అంత్యక్రియలకు చేయూత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కాలనీ వాసి నల్ల బొంబాయి గంగు ఆకస్మిక గుండె పోటుతో మృతి చెందగా, మృతురాలి అంత్యక్రియల నిర్వహణకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వితరణ చేసిన 5000 ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, నాయకులు కుందరపు శ్రీనివాస్, మొహమ్మద్ యునుస్, వేల్పూర్ ఏఎంసి డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, పుప్పాల విద్యా సాగర్, దొన్పాల్ సాయన్న, పఠాని కృష్ణం రాజు, గడ్డం సన్నిత్ యాదవ్, షేక్ ముజీబ్, జక్క పద్మారావు, గడ్డం సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



# ఎస్పీ చేతుల మీదుగా ఠాణాలకు కొత్త ట్యాబ్ లు, కెమెరాలు పంపిణీ

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 02.




భైంసాలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల చేతుల మీదుగా నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు కొత్త ట్యాబ్ లు మరియు కెమెరాలు పంపిణీ చేయబడ్డాయి. బ్లూ కోర్ట్, 100 డయల్ రెస్పాన్స్, ట్రాఫిక్ చలాన్ల జారీ మరియు రాత్రిపూట తిరుగుతున్న నేరస్థుల అనుమానితుల ధృవీకరణ వంటి కార్యక్రమాలలో మరింత సమర్థవంతంగా ఉపయోగించగల తాజా మరియు అత్యంత ఆధునిక ట్యాబ్ లు మరియు కొత్త కెమెరాలను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..నేటి యుగంలో టెక్నాలజీ ప్రతి రంగాన్ని ఆధిపత్యం చేస్తోంది. ముఖ్యంగా ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీస్ శాఖ కూడా ఈ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందుతోంది. ఈ ట్యాబ్ లను అందించడం ద్వారా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని వెంటనే పొందే అవకాశం లభిస్తుంది. 100 డయల్ కాల్స్ కు తక్షణ ప్రతిస్పందన, బాధితుల సమాచారాన్ని రికార్డ్ చేయడం, సంఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలోని పోలీసు బృందాన్ని గుర్తించడం వంటి అనేక కార్యకలాపాలు ఇప్పుడు మరింత వేగంగా మరియు ఖచ్చితంగా నిర్వహించబడతాయి. అదనంగా, వారు ట్యాబ్‌ల సహాయంతో వారికి కేటాయించిన పనులను రికార్డ్ చేయడంలో మరియు సకాలంలో నివేదికలను పంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ఈ చర్య పోలీసు సేవల్లో పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంచింది మరియు ప్రజలకు వేగవంతమైన మరియు మరింత నిబద్ధత కలిగిన సేవలను అందించే అవకాశాన్ని సృష్టించింది. పోలీసు శాఖను డిజిటల్ వైపు తీసుకెళ్లడంలో ఇది ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిలతో పాటు ఇన్‌స్పెక్టర్లు గోపీనాథ్, మల్లేష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్, నవనీత్ రెడ్డి, కృష్ణారెడ్డి, హ్యాండ్‌మండ్లు, మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్లు పెర్సిస్, సుప్రియ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావస్థ పాఠశాలల భవనాల్ని తొలగించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 02.

శిథిలావస్థ పాఠశాలల భవనాలను కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిథిలావస్థ పాఠశాల భవనాల కూల్చివేత, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదల, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు. అన్ని మండలాల్లో తహసీల్దారులు కలిసి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అత్యంత ప్రమాదకరమైన భవనాలను మాత్రమే కూల్చివేతకు సిఫారసు చేయాలన్నారు. విద్యార్థులంతా భద్రతా వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థ భవనాల్లో విద్యార్థులు కూర్చోవద్దని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు వివిధ స్థాయిల్లో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవ్వకుండా చూడాలన్నారు. గురుకులాలు, ఇతర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తూ, ఇప్పటికి కూడా తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారితో మాట్లాడి తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సీట్లు సాధిస్తే తిరిగి వారికి ఆయా విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామని భరోసా వారికి కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, ఏసీజీఈ పరమేశ్వర్, విద్యాశాఖ అధికారులు నరసయ్య, లింబాద్రి, ప్రవీణ్, ఎంఈఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అపోహలు వద్దు జూరాల వద్దనే బ్రిడ్జినిర్మాణం

## మంత్రి శ్రీహరి మాట తప్పరు. మడమ తిప్పరు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.




తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమల శాఖ మంత్రి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట తప్పరు మడమతిప్పరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. రహమతుల్లా మండల అధ్యక్షుడు ఆర్.పరమేష్, టౌన్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, తులసిరాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 122 కోట్ల రూపాయల నిధులతోన జూరాల గ్రామం మీదుగానే బ్రిడ్జి నిర్మాణం అవుతుందని ఈ విషయంపై చాలామంది రకరకాలుగా అపోహలను సృష్టిస్తూ లేనిపోని రాద్ధాంతాలను తెర లేపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిమంత్రి తో నిధులను డాక్టర్ వాకిటి శ్రీహరి మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన జీవో ను కూడా విడుదల అయిందని అన్నారు. త్వరలోనే సంబంధిత శాఖ అధికారులు ఆత్మకూరు మీదుగా జూరాల గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులకు కొరకు కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి టెండర్ల అనంతరం పనులను మన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి లాంఛనంగా శంకుస్థాపన చేసి ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి దామోదర్, గడ్డమీది అశోక్, రఘు గౌడ్ ,ఆర్మీ శివ, సాయి వెంకట్, వడ్డేమన్యం అన్వర్ పాష,మల్లేష్ , జహంగీర్, గాలి పంపు శీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బ్యాంకర్లు పెట్టుబడి సహాయం ఆపవద్దు

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి లోని బ్యాంకులో రైతులకు పడ్డ రైతు భరోసా డబ్బులను అప్పుల కింద కట్ చేసుకుంటున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్న సమయంలో బ్యాంకర్లు పెట్టుబడి సహాయాన్ని ఆపవద్దని చెప్పారు. రైతు భరోసా,ఉపాధి హామీ డబ్బులను అప్పుల కింద కట్ చేయవద్దని ఇటీవల బ్యాంకర్ల సమావేశంలోని నిర్ణయించారని తెలిపారు. ఇలాంటి చర్యలు తీసుకుంటే సంబంధిత బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఒకపక్క సగం మందికి రుణమాఫీ కాక,మరోపక్క రుణాలు రాక రైతులు తీవ్ర ఇబ్బందితో విపరీతంగా బాధపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దయాకర్,శ్రీకాంత్,అశోక్,సాయి గౌడ్,సాయి,ఆశన్న,రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## -కార్మిక సంఘాల జేఏసీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి



నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, బొగ్గు గనుల వేలం ఆపి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కొత్త లేబర్ కోడ్స్ రద్దు, 44 కార్మిక చట్టాలను యదా విధంగా ఉంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కొత్త బ్లాకులు కేటాయింపు కొరకు, ప్రవేటీకరణలకు వ్యతిరేకంగా జూలై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మికులకు, అవుట్సోర్సింగ్ కార్మికులకు సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కాంపల్లి సమ్మయ్య, నాగరాజు గోపాల్, మేడిపల్లి సంపత్, రాములు మాట్లాడుతూ మే 20 తారీకు ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాము కానీ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిపై సింధూర్ ఆపరేషన్ కారణంగా సమ్మెను జూలై 9 కి వాయిదా వేసిన సంఘతి కార్మికులకు, కర్షకులకు తెలిసిందే. ఈ సమ్మెలో బ్యాంకు ఎల్బసి ఉద్యోగులు, ప్రవేటు పరిశ్రమల కార్మికులు మెజారిటీ రాజకీయ పార్టీలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మినెంట్ ఉద్యోగం స్థానంలో ఫిక్సుడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని ఏదో సాకులు చూపి యూనియన్ల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారని తెలిపారు. అందుకే జూలై 9న దేశవ్యాప్త ఈ చారిత్రాత్మక సమ్మెలో సింగరేణి కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాదుని సుదర్శనం, సీవీ రమణ, పీ బానయ్య, ఎం వెంకటేశ్వర్లు, శంకర్రావు, ఎం సూర్యనారాయణ, దార బిక్షపతి, పీ వెంకటస్వామి, రామగిరి రామస్వామి, ఐలయ్య, వీరారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సి ఈ జైవంత్ చవాన్ కు ఘన సత్కారం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్

విద్యుత్ శాఖలో 18 జిల్లాల ఇంచార్జ్‌గా విధులు నిర్వర్తిస్తున్న సి ఈ శ్రీ జైవంత్ చవాన్ అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆఫీసర్ క్లబ్ ఎన్నికల్లో సెక్రటరీగా గెలవడం పట్ల యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించబడ్డారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు జాదవ్ శ్రావణ్ నాయక్ , సుభాష్ రాథోడ్ అమన్ ఫౌండేషన్ అధ్యక్షుడు అర్షద్ ఖాన్, మానవసేవే మాధవసేవ సంస్థ సెక్రటరీ పసుపుల రాజు, బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి అజీజ్, యువ నాయకులు సవీన్ రెడ్డి, మొయిన్ ఖాన్, నారాయణ సింధ్, జోహార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఆఫీసర్ క్లబ్ ఎన్నికల్లో గెలిచిన అనంతరం జైవంత్ చవాన్ కు మిఠాయిలు తినిపించి, పుష్పగుచ్ఛాలు అందించి యువజన సంఘాల నేతలు ఘన సన్మానం చేశారు. వారి సేవలు గుర్తుచేసుకుంటూ, చీకట్లో ఉన్న ప్రజలకు వెలుగు చిమ్మే విద్యుత్ సేవల ద్వారా ఎంతో మందికి మేలు చేస్తున్నారనీ ప్రశంసలు కురిపించారు. జైవంత్ చవాన్ కలెక్టర్ స్థాయిలో ప్రజల కోసం పని చేస్తున్న విధానం యువతకు ప్రేరణనిస్తోంది. ఆయన విజయాన్ని జరుపుకుంటూ, ఈ సందర్భంగా అందరూ శుభాకాంక్షలు తెలిపారు.



# డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

## వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట

## నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ,జులై2(సమయజ్యోతి):**

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

# శంషాబాద్‌లో వర్షాలతో మేఘావృతం

## విమానాలకు ప్రతికూల వాతావరణం

**హైదరాబాద్,జులై2(సమయజ్యోతి):**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో నిన్న సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురుస్తోన్న సంగతి తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రి ప్రతికూల వాతావరణం ఏర్పడడం కారణంగా.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాల ల్యాండింగ్‌కు అధికారులు అనుమతివ్వలేదు. దీంతో కొన్ని విమానాలు బెంగళూరు, విజయవాడ వైపు మళ్లించారు. లక్నో, కోల్‌కతా, ముంబై, జైపూర్ నుంచి వచ్చే విమానాలను బెంగళూరు ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చే ÷÷-లట్‌ను విజయవాడకు మళ్లించారు. ఇక బుధవారం ఉదయం నాటికి వాతావరణం అనుకూలంగా ఉండడంతో.. అన్ని విమానాలు యథావిధిగా కొనసాగుతున్నాయని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.



# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి

**శ్రీశైలం,జులై2(సమయజ్యోతి):**

శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

## జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



**ములుగు,జులై2(సమయజ్యోతి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

# బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

## ఆందోళనలు రాకుండా ముందే చర్యలు

## నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం

**న్యూఢిల్లీ,జులై2(సమయజ్యోతి):**

బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్‌ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్‌ఐఆర్ పక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్‌ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్‌ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.

# వరుస గుండెపోటు మరణాలు

## కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు

## పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జులై2(సమయజ్యోతి):**

కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.'భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

## తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు

## సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

**న్యూఢిల్లీ,జులై2(సమయజ్యోతి):**

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.



# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

అన్ని బీమా క్లైయిమ్‌లు అందిస్తాం
క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు
ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

**సంగారెడ్డి,జులై2(సమయజ్యోతి):**

పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

## కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷-టర్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

# మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

## మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక

## మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు







**సంగారెడ్డి,జులై2(సమయజ్యోతి):**

సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.
అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు.
ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. పేదల ఆకలి తీర్చడం, బడుగు బలహీన వర్గాల అవసరాలను తీర్చడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యమని అన్నారు. ప్రతి బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించామని చెప్పారు.ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 వినతులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో అధికంగా ధరణి బాధితుల సమస్యలే ఉన్నాయని చెప్పారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వమంతా కృషి చేస్తోందని తెలిపారు. ఓ పేదవాడు నేరుగా మంత్రిని కలిసి సమస్య వినిపించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్న సంగతి ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే, బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో హరీష్ రావు తడబడినట్లు స్పష్టంగా అర్థమవుతోందని శ్రీహరి పేర్కొన్నారు. 100 టీఎంసీల నీరు వృథాగా పోతుందన్న వార్తలు మీడియాలో వచ్చినట్లు తెలిపారు. ఈ అంశంపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. వచ్చే వారం కృష్ణ నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర బీజేపీ నేతలపై కూడా మంత్రి శ్రీహరి తీవ్ర విమర్శలు చేశారు. బీసీల పట్ల బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మరోసారి బయటపడిందన్నారు. గతంలో బండి సంజయ్‌ను తొలగించి కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించిన తీరు ఈ విషయాన్ని స్పష్టంగా చూపుతుందని విమర్శించారు. కుల గణన సర్వే అనంతరం కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కవితకు కీలక పదవి ఇవ్వాలన్న సూచన చేస్తూ, రైల్ రోకో కార్యక్రమం చేపట్టేముందు పార్టీలో బీసీలకు ప్రాధాన్యత కలిగిన పదవి ఏర్పాటు చేయాలని అన్నారు.

# కొన్ని వస్తువులపై జిఎస్టీ భారం తగ్గింపు

## ప్రభుత్వ యోచనలో ఉన్నట్లు సమాచారం

**న్యూఢిల్లీ,జులై2(సమయజ్యోతి):**

ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్య తరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, డుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు మరియు వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళ్లు, రూ. 1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి. మరోవైపు, ప్రభుత్వం సరళీకృతమైన, సులభంగా పాటించే జీఎస్టీని కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ చర్యల వల్ల ప్రభుత్వంపై రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల వరకు భారాన్ని మోపుతుందని తెలుస్తోంది. అయితే, వినియోగం పెరిగితే జీఎస్టీ వసూల్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది. మరోవైపు, కేంద్రం ఈ చర్యలకు ఒప్పుకున్నా రాష్ట్రాలు ఏ విధంగా భావిస్తాయనేది చూడాలి. ఉ÷ కింద, రేటు మార్పులకు ఉ÷ కౌన్సిల్ నుండి ఆమోదం అవసరం. ఇప్పటి వరకు జీఎస్టీ కౌన్సిల్ చరిత్రలో ఒకసారి మాత్రమే ఓటింగ్ జరిగింది. ప్రతీ నిర్ణయం కూడా ఏకాభిప్రాయం ప్రకారమే తీసుకుంది. ఈ నెల చివర్లో జరిగే 56వ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు.




# తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు

## వారికి నల్లా, విద్యుత్ కనెక్షన్లు కట్ చేయాలి

## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్

**హైదరాబాద్,జులై 2(సమయజ్యోతి):**

సీఎం చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
అన్న లెటర్లు రాసుడు కాదుని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూసేది వాల్లే అని విమర్శించారు. ఆ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నల్లా కనెక్షన్‌లు కట్ చేయండని విజ్ఞప్తి చేశారు. మంచిగ మాట్లాడితే ఆంధ్ర వాళ్లు మాట వినరు అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. 'బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యేగా ఒక సూచన చేస్తున్నా. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్న లెటర్లు రాసుడు కాదు. సీఎం చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూసేది వాల్లే. ఆ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నల్లా కనెక్షన్‌లు కట్ చేయండి. ఇరిగేషన్ ప్రాజెక్టు పైసలు ఒక్క రూపాయి ఇవ్వకండి. వాల్లే చంద్రబాబు వద్దకు వెల్లి కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ పెట్టిస్తారు. మంచిగ మాట్లాడితే ఆంధ్ర వాళ్లు మాట వినరు' అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# జులై4న హైదరాబాద్ సమావేశాన్ని విజయవంతం చేయండి.- టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఈనెల 4న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే జై భీం,జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అడిషనల్ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.స్థానికంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను అధిష్టానం ముందు ఉంచుతానని తెలిపారు.శుక్రవారం జరిగే కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొంటారని నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ముఖ్యమని అందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు గిమ్మ సంతోష్,పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్,మాజీ కౌన్సిలర్లు సందా నర్సింగ్,జాఫర్ అహ్మద్,సుధాకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు శాంతన్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,రావుల సోమన్న,మల్లయ్య యాదవ్,రాజేశ్వర్,శ్రీలేఖ,లత,సోనియా మంథని,ప్రభావతి,ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# కొమురం భీం జంక్షన్ పునఃరూపకల్పన పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొమురం భీం జంక్షన్ పునఃరూపకల్పన అంశం పై ఆదివాసీ సంఘ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కొమురం భీం విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్ వలన ట్రాఫిక్ నియంత్రణకు సమస్యలు,ప్రమాదాలు ఎక్కువవుతున్నట్లు తెలిపారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మరణించడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.విగ్రహాన్ని ఏమాత్రం తాకకుండా,చుట్టూ ఉన్న రౌండ్ జంక్షన్ (ఔటర్ రింగ్) ను తొలగించి,ట్రాఫిక్ సురక్షితంగా నడిచేలా పునఃరూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే గత రోడ్ సేఫ్టీ మీటింగ్ లో ఈ అంశంపై చర్చించామని,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణ,ప్రమాదాలు తగ్గడం లేదని,అందుకే ఔటర్ రింగ్ కుదింపు నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.ఆదివాసీ సంఘ నాయకులతో కలెక్టర్ ఈ విషయం పై చర్చించగా వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ కు విన్నవించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సురేందర్,ట్రైనీ కలెక్టర్ సలోని,సబ్ కలెక్టర్ యువరాజ్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలో వార్డుకు 10 ఇండ్ల చొప్పున 10 వార్డులకు గాను 100 ఇండ్లకు ప్రతిపాదనలు పంపగా. కేవలం 54 ఇండ్లకు మాత్రమే మంజూరు పత్రాలు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు 2008లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామం లో గతంలో ఇండ్లు వచ్చాయనే నెపంతో అర్హులైన పేదల ఇండ్లు కూడా తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆయన దుయ్యబట్టారు. మక్తల్ ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి అమరచింతలో ప్రొసీడింగ్స్ ఇచ్చే సందర్భంగా అమరచింత మున్సిపాలిటీకి 500 ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని. ఆ విధంగా ప్రతి వార్డుకు 50 ఇండ్లు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. అట్టి హామీని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. 2008.ఇందిరమ్మ ఆదర్శ గ్రామం రెండో విడతలో ఆనాడు కేవలం 80 వేల రూపాయలతో ఇండ్లు మంజూరు చేశారని అప్పటి లబ్ధిదారులు.ప్రస్తుత ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులని చెప్పడం ఎంతవరకు సమంజసమని అయన ప్రశ్నించారు. ఆనాడు ఇందిరమ్మ బిల్లుల్లో 50%. పైరవి కారులు. అధికారుల. కె పోయాయాని గుర్తు చేశారు. అమరచింత మున్సిపాలిటీలో దళితులకు కేవలం నాలుగు ఇండ్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైనది కాదని విమర్శించారు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామం తో నిమిత్తం లేకుండా ప్రస్తుతం అర్హులైనా పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రొసీడింగ్ తీసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు కేవలం 45 రోజుల్లో బేస్మెంట్ వెయ్యకుంటే ఇల్లు రద్దు చేస్తామన్న నిబంధన సరికాదని. కనీసం ఆరు నెలల వరకు బేస్మెంట్ నిర్మాణానికి సమయం ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తానన్న హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బేస్మెంటు వేసుకోలేని ఆర్థిక%శీ%గా వెనుకబడిన లబ్ధిదారులకు ప్రభుత్వం చొరవచూపి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఇండ్లు మంజూరు కాకపోవడంతో. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఇండ్లు వస్తాయని ఎంతోమంది ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో. అనేక నిబంధనలు కొర్రీలు పెడుతూ లబ్ధిదారుల సంఖ్య తగ్గించడమే తప్పఇండ్లు అధికంగా కేటాయించే అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. ఇందిరమ్మ బిల్లులు రాకుంటే మంత్రి తన ఇల్లు అమ్మి బిల్లులు చెల్లిస్తా అనేదానికంటే ఇళ్ల మంజూరు లో ఉన్న నిబంధనలు సవరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం మంచిదని అభి ప్రాయపడ్డారు అద్దె ఇండ్లలో, గుడిసెల్లో నివాసిస్తున్న. బేస్మెంటు వేసుకొని ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తెలుగు మాసన్న, రమేష్, రాజేష్, సంజీవ, రాజారత్నం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి చట్టం పై సమీక్షా సమావేశం పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి విభాగం పీసీఆర్ చట్టం 1955 మరియు (పిఓఏ) చట్టం 1989 అమలును సమీక్షించడానికి జిల్లా స్థాయి నిఘా,పర్యవేక్షణ కమిటీ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు ముఖ్య అతిథిగా పాల్గొని యాక్ట్ పై నూతన కమిటి సభ్యులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఎజెండా అంశాలలో కమిటీ సభ్యుల కార్యకలాపాలు 2024 - 25 సంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లా సబ్ డివిజన్ వారీగా ఎస్సీ/ఎస్టీ పిఓఎ చట్టం కేసులు,పీసీఆర్ చట్టం 1955 కేసుల నమోదు.27-06-2025 నాటికి ఆదిలాబాద్ సబ్-డివిజన్ యొక్క ఎస్సీ/ఎస్టీ పిఓఎ చట్టం యొక్క యుఐ కేసులు,ఉట్నూర్ డివిజన్ కేసుల వివరాలు,యుఐ కేసు వివరాలు.2025 సంవత్సరంలో ఎస్సీ,ఎస్టీ బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఎస్సీ,ఎస్టీ కమిటి సభ్యులను అభినందిస్తూ కమిటి సభ్యులు చురుకుగా పనిచేయాలని,ఎస్సీ,ఎస్టీ చట్టాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలని,నేరాలు



జరగకుండా చూడాలని,పిసిఆర్ ఆక్ట్ 1955,పిఓఎ ఆక్ట్ 1989 పౌర హక్కుల రక్షణ చట్టం 1955,అనుసూచిత కులముల,అనుసూచిత జనజాతుల (అత్యాచార నివారణ)చట్టము 1989 యొక్క ఉద్దేశం సమాజం లో మార్పు కొరకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.కొత్తగా ఎన్నికైన కమిటి సభ్యులు,అధికారుల పాత్ర కీలకమైందని,సరైన రీతిలో ఈ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు ఎస్సీ,ఎస్టీ ప్రాధాన్యతనిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్ ను అభినందించారు.అందరి సమన్వయం తో ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేయాలనీ అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని,నిరంతరం ప్రతీ రోజూ గ్రామాల్లో పర్యటించి ఎస్సీ,ఎస్టీ ల సమాజానికి మంచి చేసేలా కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్లాలన్నారు.ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అంతకుముందు షెడ్యూల్డు కులాల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలో ఉన్న విధి విధానాల పై వివరించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని,సబ్ కలెక్టర్ యువరాజ్,అదనపు ఎస్పీ,డీఎస్పీ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా చట్టాలను సైన్స్ ను ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవాలి -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను, సైన్స్ ను ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. తెలిపారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఆయన బుధవారం జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 ను ప్రారంభిస్తూ మాట్లాడారు.పోలీస్ విధి నిర్వహణ లో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 కార్యక్రమం ( నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్లి జిల్లాలు) పోలీస్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి, పనిలో పోటీతత్వం అలవాటుపడుతుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫొరంసిక్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అ నేరస్థలంలో




సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాలనే దాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ఫ్లోజింగ్, నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలు మూడు రోజులపాటు జరుగుతాయి. కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డిసిపిలు బస్వారెడ్డి, రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ సి.ఐల ఎ,ఎస్.ఐలు పాల్గొన్నారు.

# బాలల బాల్యం - బడులకు అంకితం.- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బాల కార్మిక వ్యవస్థను సమిష్టి కృషితో పూర్తిగా రూపుమాపుదామన్న జిల్లా ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి అన్ని శాఖల సమన్వయం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.బాలల బాల్యం బడులకు అంకితం కావాలని,బాలలు కార్మికులుగా,కర్షకులుగా కొనసాగరాదని తెలిపారు.చట్ట వ్యతిరేకంగా బాలలను పనులలో ఉంచుతున్న హెూటల్లు,పెట్రోల్ బంకులు,ఇటుక బట్టీలు,దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు.చట్ట వ్యతిరేకంగా బాలలను,పిల్లలను కార్మికులుగా వినియోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ప్రతిరోజు ప్రతి ఒక్క ప్రదేశంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులను నిర్మూలించాలని సూచించారు.ముఖ్యంగా పట్టణంలో యాచకులుగా ఉన్న చిన్నారులకు పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారిని సంక్షేమ గృహాలకు లేదా బడులకు తరలించాలని సూచించారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలోని ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారి పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ముఖ్యంగా ధాబా లలో ఎలాంటి పిల్లలు చిన్నారులు




పనులలో ఉండకుండా పర్యవేక్షించాలని సూచించారు.సమిష్టి కృషితో విజయం సాధించవచ్చని బాల కార్మికుల వ్యవస్థను సమూలంగా,శాశ్వతంగా నాశనం చేయవచ్చని ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో పనిచేసి రాష్ట్ర పోలీసు వ్యవస్థకు సహకరించి ఉత్తమమైన ప్రతిభ కనబరచాలని తెలిపారు.అదేవిధంగా గత సంవత్సరం రక్షించిన పిల్లలను ప్రస్తుతం వారు ఎక్కడున్నారు.వారి పరిస్థితి ఏంటి అనేది ఆరా తీయమని అధికారులకు సూచించారు.ప్రతి ఒక్క శాఖ పిల్లలు బడులకు వెళ్లే విధంగా బాధ్యతను వహించాలని తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరపు నుండి సిసిఎస్ బృందం షీ టీం బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇద్దరు సిఐలతో కూడిన ముస్కాన్ బృందం సంసిద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, సిఐ లు ఎన్ చంద్రశేఖర్,గున్వంత్ రావు పద్మ,అంజమ్మ,జిల్లా సంక్షేమ అధికారి కే.మిల్కా,సిడబ్ల్యూసి చైర్మన్ వెంకట్ స్వామి,సిడబ్ల్యుసి సభ్యులు సమీర్ ఖాన్,దశరథ్,డిసిపిఓ రాజేంద్రప్రసాద్,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలింగు,వినోద్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్,ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ కె వినోద్,మహిత ఎన్జీవో ప్రతినిధి శ్రీకాంత్,చైల్డ్ హెల్ప్ లైన్,డిసిపియు సిబ్బంది ఉన్నారు.

# ఎపి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

## ఇంటింటికీ టీడిపి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

**భీమవరం,జులై2(సమయజ్యోతి):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాల్జేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా.. జగన్ ఐదేళ్ల పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో విస్తృతమైన సంక్షేమ అజెండాను ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో రెండు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రెండు పథకాల గురించి కీలక ప్రకటన చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై వివరిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ప్రజలు తమది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని పేర్కొన్నారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ4ను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.



# పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

**ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు**

**రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం**

**స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు**

**తుమ్మిశిల ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు**



**చిత్తూరు,జులై 2(సమయజ్యోతి):**

రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు.'అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు.చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపురేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం-హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి.రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది.1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లను, 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్‌మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుం దన్నారు. అలాగే పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ -సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం-పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక

**న్యూఢిల్లీ,జులై 2(సమయజ్యోతి):**

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షులను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుఉల ఎన్నికైన సంగతి తెలిసిందే.

# జైలునుంచి విడుదలయని వంశీ

## బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో పిటిషన్

## ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రీం

**విజయవాడ,జులై 2(సమయజ్యోతి):**

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.మరోవైపు అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది. అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. అలాగే బెయిల్ రద్దు చేయాలన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది.

# తమిళనాడులో పవన్‌పై కేసు

## మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ,జులై 2(సమయజ్యోతి):**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని పీవీఎన్ మాధవ్ తెలిపారు. తమిళనాడులోదుర్మార్గపు పాలన ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను కూడా మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు. అయోధ్యలాగా తిరుపతి తిరుమలను మద్యం, మాంస రహితంగా, అన్యమత ప్రచార రహితంగా చేయాలని అన్నారు. దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.

# ఎపి కేడర్ ఐపిఎ సిద్ధార్థ కౌశల్ రాజీనామా

## వ్యక్తిగత కారణాలతో

## తప్పకుంటున్నట్లు వెల్లడి

**అమరావతి,జులై 2(సమయజ్యోతి):**

తాను ఐపీఎస్‌కి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు సిద్దార్థ్ కౌశల్ బుధవారం అమరాతిలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను డీజీపీకి పంపినట్లు ఆయన తెలిపారు. తాను ఐఐఎం విద్యార్థినని.. ఈ నేపథ్యంలో తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్దార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. తాను ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తనపై వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాతే ఉద్యోగానికి రాజీనామా చేయాలని తాను నిర్ణయానికి వచ్చానని కౌశల్ వెల్లడించారు. ఇక ఆంధ్రప్రదేశ్.. తన సొంత రాష్ట్రంగా పరిగణిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. తనకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు ఈ సందర్భంగా సిద్దార్థ్ కౌశల్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం సమాజానికి సేవ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

# పాపికొండల విహారయాత్ర నిలిపివేత

**అల్లూరు,జూలై2(సమయజ్యోతి):**

భారీ వర్షాల నేపథ్యంలో అల్లూరి జిల్లాలోని దేవీపట్నం నుంచి పాపికొండల విహారయాత్రను జలవనరుల శాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. వర్షంతో పాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు దేవీపట్నం మండలం దండంగి, డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపై గోదావరి వరద ప్రవాహం పెరిగింది. దీంతో గండి పోచమ్మ ఆలయం వైపునకు రాకపోకలు నిలిచిపోయాయి.పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పాటు నదీ పరివాహక ప్రాంతాల నుంచి నీరు భారీగా గోదావరిలోకి వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్‌వే వద్ద నీటిమట్టం 27.16 మీటర్లకు పెరిగింది. ఇదిలావుంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆంధ్ర, ఒడిశా సరిహద్దులోని డుడుమ జలాశయం వద్ద నీటిమట్టాలు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 2,590 అడుగులు కాగా.. ప్రస్తుతం 2588.3 అడుగులకు చేరుకుంది. దీంతో ఏడో నంబరు గేటు ద్వారా వెయ్యి క్యూసెక్కుల వరద నీటిని దిగువన బలిమెల జలాశయానికి విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గకపోతే మరిన్ని గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# 153 ఏళ్ల మైదానంలో గెలుపు అందని ద్రాక్షే..

జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభమయ్యే ఎడ్జ్‌బాస్టన్‌కు టీమ్ ఇండియా కారవాన్ ఇప్పుడు చేరుకుంది. లీడ్స్‌లో జరిగిన చివరి టెస్ట్‌లో ఓడిపోయిన తర్వాత, ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం టీమిండియాకు కీలకమైనదిగా మారింది. కానీ, అతిపెద్ద అడ్డంకి ఏమిటంటే ఇవి ఇంగ్లాండ్ మైదానాలు. ఇక్కడ టీమిండియాకు విజయం అందని ద్రాక్షలా మారింది. దీంతో ఎడ్జ్‌బాస్టన్ పేరు వింటేనే భారత జట్టు భయపడుతోంది. ఈ క్రమంలో ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేయడం ద్వారా టీమ్ ఇండియా చరిత్ర సృష్టిస్తుందా? ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ గెలిచిన మొదటి ఆసియా జట్టు అవుతుందా? లేదా అనేది చూడాలి. ఎడ్జ్‌బాస్టన్ మైదానం చరిత్ర 153 సంవత్సరాల నాటిది. ఈ మైదానంలో టీం ఇండియా ఆడి 58 సంవత్సరాలు అయింది. 1967లో భారత్ ఇక్కడ తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్టుల్లో ఇతర ఆసియా జట్ల పరిస్థితి కూడా టీమిండియా మాదిరిగానే ఉంది. అది పాకిస్తాన్ అయినా లేదా శ్రీలంక అయినా. పాకిస్తాన్ కూడా ఎడ్జ్‌బాస్టన్‌లో 8 టెస్టులు ఆడింది. అందులో 5 ఓడిపోయింది. 3 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. శ్రీలంక ఎడ్జ్‌బాస్టన్‌లో 2 టెస్టులు ఆడింది. రెండింటిలోనూ ఓడిపోయింది. ఇక ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ రికార్డు ఎలా ఉందో ఓసారి చూద్దాం. ఆతిథ్య జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో విజయాలతో దూసుకెళ్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్ 56 టెస్టులు ఆడింది. అందులో 30 గెలిచింది. అదే సమయంలో 11 మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఇంగ్లాండ్ 15 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ముందుగా బౌలింగ్ చేసిన జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. ఇక్కడి పిచ్ బ్యాటింగ్‌కు గొప్పగా ఉండటం వల్ల కావొచ్చు. దీని కారణంగా స్కోరును ఛేదించడం ఇక్కడ సులభం. సరళంగా చెప్పాలంటే, ఈ 153 ఏళ్ల నాటి మైదానంలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టు అత్యధిక సార్లు గెలిచింది. 1902, 2024 మధ్య ఎడ్జ్‌బాస్టన్ గణాంకాలను పరిశీలిస్తే, ముందుగా ఫీల్డింగ్ చేసిన జట్టు ఈ మైదానంలో ఎలా ఆధిపత్యం చెలాయించిందో మనం చూడొచ్చు. ఈ కాలంలో, ఇక్కడ ఆడిన 56 టెస్టులలో, ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు 18 సార్లు గెలిచింది. అయితే, 23 మ్యాచ్‌లలో, ముందుగా ఫీల్డింగ్ చేసిన జట్టు గెలిచింది. ఇప్పుడు ముందుగా ఫీల్డింగ్ చేయడం ద్వారా మ్యాచ్ గెలవడం గురించి మాట్లాడుతుంటే, ఎడ్జ్‌బాస్టన్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. భారత్ లేదా ఇంగ్లాండ్ ఏ జట్టు టాస్ గెలిచినా ముందుగా ఫీల్డింగ్ చేయడానికి ఇష్టపడతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ విషయానికొస్తే, మొదటి ఇన్నింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్లు ఆధిపత్యం చెలాయించగా, రెండవ ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయించారు.క్రికెట్‌లో ప్రతి రోజు కొత్తదని అంటారు. గత రికార్డులు ముఖ్యం. కానీ, ఎడ్జ్‌బాస్టన్ రికార్డును పరిశీలిస్తే, ఇక్కడి జట్లు తమ గత రికార్డులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది.






# సెప్టెంబర్ 5న ఆసియాకప్ 2025 ప్రారంభం!

సియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు. భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉండకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# బుమ్రాకు ఎందుకు విశ్రాంతి ఇచ్చారు

## మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం




ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ నుంచి టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి కల్పించడంపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. కీలకమైన ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడాల్సిందని అభిప్రాయపడ్డాడు. విశ్రాంతి తీసుకునే ఆప్షన్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఇవ్వద్దన్నాడు. బుమ్రా విశ్రాంతిని కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయించాలని సూచించాడు. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించిన తర్వాత కూడా మళ్లీ రెస్ట్ ఎందుకు? అని ప్రశ్నించాడు.ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించగా.. ఐపీఎల్ స్టార్ సాయి సుదర్శన్, పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌పై వేటు పడింది. వీరికి బదులు వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్ బరిలోకి దిగారు. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతానని బుమ్రా ముందే చెప్పాడు. దాంతోనే అతనికి రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి కల్పించారు. మూడో టెస్ట్ జరిగే లార్డ్స్ మైదానం పరిస్థితులు బుమ్రా బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయని, దాంతో అతనికి రెస్ట్ ఇచ్చామని టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ తెలిపాడు. అయితే టీమిండియా నిర్ణయాన్ని రవి శాస్త్రి తప్పుబట్టాడు. సాయి సుదర్శన్‌ను తప్పించడంతో పాటు కుల్దీప్ యాదవ్ ఆడించకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేశాడు. 'టీమిండియాకు ఇది చాలా కీలకమైన మ్యాచ్. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించింది. రెస్ట్ తీసుకునే నిర్ణయాన్ని బుమ్రా చేతుల్లోంచి తీసుకోవాలి. తుది జట్టులో ఎవరు ఉండాలనేది కెప్టెన్, కోచ్ నిర్ణయించాలి. ఈ సిరీస్ పరంగా ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. ఈ మ్యాచ్‌లో బుమ్రా బరిలోకి దిగాల్సింది.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్




సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్?తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్?కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %బూూ%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్?లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ప్రస్తుతం 801 రేటింగ్స్?తో పంత్ ఆరో స్థానంలో ఉన్నాడు. ఇక భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్?) నాలుగో ప్లేస్?లో

ఉండగా, ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్?) అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, టెస్టు బ్యాటర్లలో టాప్ 10లో జైస్వాల్, పంత్ ఇద్దరే ఉన్నారు. మరోవైపు ఇటీవల వెస్టిండీస్?పై రెండు హాఫ్ సెంచరీలు సాధించిన ఆస్ట్రేలియా డాషింగ్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తాజా ర్యాంకింగ్స్?లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. మూడు స్థానాలు మెరుగుపర్చుకొని, 756 రేటింగ్స్?తో హెడ్ ప్రస్తుతం 10వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు.బౌలింగ్ విభాగంలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా 907 రేటింగ్స్?తో అగ్రస్థానంలోనే? ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?పై తొలి ఇన్నింగ్స్?లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.



# నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!

## షమీకి షాకిచ్చిన హైకోర్టు

టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్? షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహన్?కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్?కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు తీర్పులో పేర్కొంది. అయితే షమీ– హసీన్? దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్?పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు సైతం ఆమె పిటిషన్?ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్?కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా, మహ్మద్ షమీ– హాసిన్ జహాన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహాన్?కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహాన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.



# రామాయణం ఫస్ట్ పార్ట్ షూటింగ్ పూర్తి

## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.




### అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది.

## నటనను వదిలేశానంటూ రూమర్లు

ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

## విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.

## నెగెటివ్ ప్రచారానికి చెక్ మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు



నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ్÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685